
# ఓంకారనాదం - వంకాయకూర

డా. సుదర్శన్ రాజ్



## ఓం... ఓం...

ఓంకార నాదంతో రామశాస్త్రి తన జపం ప్రారంభించాడు. తెల్లవారు జామున నాలుగు గంటలైంది. బ్రాహ్మీ ముహూర్తం. నాలుగు నుంచి ఆరు దాకా తన ధ్యాన కాలం. జపం ముగించిన తరువాత 'టిల్కు' సేవించడం. పేరుకు 'టీ' కానీ, అందులో 'మిల్క్' ఎక్కువ. అందువల్ల అది 'టిల్కు' అయింది. ఆ తరువాత ఒక గంట మార్నింగ్ వాక్. ఇక రోజంతా ఏ ఫిలాసఫీ పుస్తకాలో, న్యూస్ పేపరో చదువుతూ కూర్చోవడం. టి. వి. అంత పడదు.

రామశాస్త్రి ధ్యానించే నమయంలో కొడుకు రవి కూడా స్నానం చేసి నంధ్యావందనం చేస్తూంటాడు. పేరుకు పిహెచ్.డి. చేశాడు కాని, చిన్నప్పటి నుంచి తండ్రి ఇచ్చిన శిక్షణ మూలాన కెనడా వచ్చినా నంధ్యావందనం, కనీనం వారాని కోమారైనా గుడికి వెళ్లడం, పండుగ దినాల్లో పూజలు, పునస్కారాలు చెయ్యడం మానలేదు. అయితే కాలాన్ని బట్టీ, దేశాన్ని బట్టి నంధ్యావందనంలో మార్పులు చేనుకున్నాడు.


"కలియుగే, ప్రథమ పాదే, జంబూద్వీపే, భరత వర్షే, భరత ఖండే..." బదులు..." ద్వాపర యుగే, ప్రథమ పాదే, పుష్కర ద్వీపే, మరోనీ వర్షే, అమెరికా ఖండే..." అంటూ మార్పులతో నంధ్యావందనం చేస్తుంటాడు. ఒకనాడు ఈ మార్పులు మరో గదిలో జపం చేస్తున్న రామశాస్త్రి చెవిలో పడ్డాయి.

"ఈ వెధవకు చిన్నప్పటి నుంచీ శిక్షణ ఇస్తే ఏమిటేమిటో వాగుతున్నాడేమిటి?" అనుకున్నాడు రామశాస్త్రి. వెంటనే ఘర్షణ పెట్టుకుంటే బాగుండదని, ఏ ఆదివారమో సావకాశంగా సంగతి తేల్చుకోవచ్చు ననుకున్నాడు.

రవి చిన్నతనమంతా కాకినాడలో జరిగింది. బిఎస్‌సి ఆనర్సు ఆంధ్ర విశ్వ విద్యాలయంలో పూర్తి చేసి పిహెచ్. డి. [బయో కెమిస్ట్రీ] టోరంటో విశ్వ విద్యాలయంలో పూర్తి చేశాడు. కాకినాడలో ఉన్నప్పుడు బీడీ ముక్క కూడా కాల్చలేదు సరికదా, కెనడాలో ఉన్నా బీరు చుక్క కూడా ముట్టలేదు. స్నేహితులంత 'వీడో స్పెసిమన్‌లే' అనుకుని వదిలేశారు. పిహెచ్. డి. అవగానే ఫార్మసిటికల్ కంపెనీలో సైంటిస్టుగా చేరాడు. జీతం బాగానే వస్తుంది. మెల్లిగా ఇమ్మిగ్రేషన్ సంపాదించి తల్లిదండ్రులను 'స్పాన్సర్' చేసి పిలిపించాడు. ఇంకా పెళ్లి కాలేదు.

రామశాస్త్రికి అరవై ఏళ్ల వయస్సు. తహసీల్దారుగా రిటైర్ అయ్యాడు. స్ఫురద్రూపి. 45 ఏళ్ల వాడుగా చెలామణీ అవుతాడు. కొంచెం బట్టతల. మామూలు ఎత్తు. ఒక్క ముక్కలో చెప్పాలంటే పిడుగులా ఉంటాడు. ఉద్యోగంలో ఉన్నప్పుడు స్ట్రిక్టుగా ఉండడం వల్ల చండ శాసనుడు, రావణాసురుడు లాంటి ఆనరరీ బిరుదులు సంపాదించాడు. పిల్లల్ని చిన్నప్పటి నుంచి క్రమశిక్షణలో పెట్టి పెంచాడు. పిల్లలు కూడా బుద్ధిమంతులు. ఈ రోజుల్లో పిల్లల్లా ఎదిరించి మాట్లాడ్డం ఎరగరు.

భార్య సీతమ్మకు డిగ్రీలేమీ లేవు. ఎద్దే వానాకాలం చదువు. ఆంధ్రప్రభ లాంటి వార పత్రికలు చదివి అర్థం చేసుకోగలదు. కొత్త కొత్త కూరలు,



## అంతే సంగతు లమెరికా !

అమెరికాలో అణు విద్యుత్ కర్మాగారాల నుండి వెలువడే అణు ధార్మిక శక్తి వల్ల 2000 సంవత్సరం నాటికి 15,000 మంది అమెరికన్లు మరణిస్తారని అంచనా. ఇది అణు ధార్మిక ప్రభావానికి నేరుగా గురయ్యే వారి సంఖ్య మాత్రమే. ఈ అణు విద్యుత్ కర్మాగారాల ప్రత్యక్ష, పరోక్ష ప్రభావాల వల్ల రా నున్న ఎనిమిదేళ్లలో 1,00,000 మంది చనిపోయే ప్రమాదం ఉందని, వేలాది చదరపు మైళ్ల భూమి కొన్ని వందల శతాబ్దాలు పాటు కలుషితమై పోతుందని అమెరికాలోని 'యూనియన్ ఆఫ్ కన్సర్న్డ్ సైంటిస్ట్స్' హెచ్చరించారు.

వచ్చుళ్లు, వగైరాల మీద ప్రయోగాలు చెయ్యడం మహాసరదా. రామశాస్త్రికి దేశవాళీ కూరలు తప్ప కాలిఫ్లవరు, బ్రోకలీలాంటి కూరలు నచ్చవు. అటువంటి కూరలు వండినపుడు కాస్త అక్షింతలు వేయించుకునేది. అక్షతలు శాశ్వతంగా నెత్తి మీద ఉంటాయా? తన ప్రయోగాలు మాత్రం మానలేదు.

పెద్దమ్మాయికి పెళ్లి చేసి అత్తారింటికి పంపడం, రవి కెనడాకు రావడంతో ఇల్లు బావురుమన్నట్లుండేది. పైగా ఉద్యోగం నుంచి రిటైర్ అవడంతో 24 గంటలూ ఇంట్లో కూర్చుని వాసాలు లెక్కపెట్టడం కష్టమైంది రామశాస్త్రికి. అటువంటి సమయంలో రవి స్పాన్సర్ చెయ్యడం - భగవంతుడి కటాక్షం అనుకుని సంబరపడ్డారు దంపతులు.

రామశాస్త్రి, సీతమ్మ కెనడా వచ్చి దాదాపు ఏడా దయింది. దాదాపు 150 తెలుగు కుటుంబాలున్నా మూడు నాలుగు కుటుంబాలతో మాత్రమే బాగా పరిచయం.

రవి సంపాదన బాగా ఉండడం, తల్లిదండ్రులు రావడంతో వారు వచ్చిన కొద్ది దినాలకే మంచి ఇల్లు కొన్నాడు. ఆ ఇంటి పక్కనే అదృష్టంకొద్దీ రావుగా రున్నారు. సీతమ్మ కేమీ తోచనప్పుడు రావు గారి శ్రీమతితో బాతాఖానీ.

రవికి చిన్నప్పటి నుంచీ జీవితం పట్ల ఒక విధమైన ఆధ్యాత్మిక అవగాహన ఉండేది. ఎక్కడైనా గుళ్లల్లో పూజలూ, భజనలూ జరుగుతూంటే వెళ్లి కూర్చునేవాడు. రామకృష్ణ పరమహంస, స్వామి వివేకానంద, రమణ మహర్షి - అటువంటి మహా పురుషుల జీవిత చరిత్రలు చదువుతూండేవాడు. కెనడా వచ్చిన కొద్ది దినాలకే 'పరమహంస యోగానంద' జీవిత చరిత్ర చదవడం తటస్థించింది పేరుకు కెనడాలో ఉన్నాడు కానీ మనస్సు హిమాలయాల్లోనే ఉండేది. యోగానంద తన జీవితానికి మలుపు తెచ్చాడు - వెలుగు నిచ్చాడు. యోగానంద ఆశ్రమం ఇచ్చే 'కోర్సు' తీసుకుని, క్రమంగా 'క్రియాబన్' అయ్యాడు. తండ్రి శిక్షణలో నేర్చుకున్న సంధ్యావందనంతోబాటు ప్రతి రోజూ 'క్రియాయోగ' కూడా సాధన చేస్తుంటాడు.

అనుకున్నట్లుగానే ఆదివారం వచ్చింది. ప్రతి రోజూలాగే ఓంకార నాదంతో రోజు ప్రారంభమయింది రామశాస్త్రికి. మార్నింగ్ వాక్ అయిన తరువాత రెండో కప్పు 'టీల్కు' కోసం రెడీ అయ్యాడు రామశాస్త్రి. సీతమ్మ, రవి కాఫీరాయుళ్లు. 'డైనింగ్ టేబిల్' దగ్గర కూర్చుని 'టీల్కు' కాఫీ తాగుతున్నారు. రవిని సరిచెయ్యడాని కిదే మంచి సమయమనుకుని రామశాస్త్రి ప్రారంభించాడు.

"ఏమిట్రా రవీ! సంధ్యావందనంలో పుష్కర ద్వీపే, మరోనీ వర్షే, అమెరికా ఖండే అని ఏమిటేమిటో పిచ్చిగా వాగుతున్నావు?"

"అవు న్నాన్నా! మరి దేవుడిని ప్రార్థించేటప్పుడు మన సరియైన చిరునామా ఇవ్వొద్దూ? కెనడాలో ఉండి ఇండియా చిరునామా ఇస్తే ఎలాగ? మనం ప్రస్తుతం ఉండేది పుష్కర ద్వీపం, మరోనీ ప్రభుత్వం, అమెరికా ఖండం ... అంతేకాని జంబూ ద్వీపం, భరత వర్షం, భరత ఖండం కాదు గదా!"

ఈ సంగతి సకారణమైందే అనిపించింది రామ శాస్త్రికి.

"అది సరేలే! మరి మనం ఇంకా కలియుగం మొదటి పాదంలోనే ఉంటే అప్పుడే ద్వాపర యుగే, ప్రథమ పాదే అంటావేమిటి?"

ఇంతలోకే సీతమ్మ కాఫీ కప్పు ఖాళీ చేసి, రిఫ్రిజిరేటర్ నుంచి నీటొంకాయలు తెచ్చి "భూశారా ఈ వంకాయ లెంత బాగున్నాయో!" అంది - రామశాస్త్రివేపు కొంటెగా చూస్తూ.

"ఎక్కడ దొరికాయి ఇంత మంచి వంకాయలు?" - రామశాస్త్రి ప్రశ్న.

"కార్నర్‌లో ఉన్న 'ఫాంగు' గాడి కొట్లో దొరికాయి." సీతమ్మగారి సమాధానం.

"చైనా వాడి కొట్లో కొన్నావా? చైనా వాళ్లకూ, మనకూ యుద్ధమైందని తెలీదూ? ఐనా, నాకు తెలీకుండా ఫాంగుగాడి కొట్టు కెలా వెళ్లావు?"

"రావుగారి భార్యా, నేనూ వాక్‌కి వెళ్లినప్పుడు కొన్నాను. కొట్టుకు వెళ్లడానికి మూడు నిమిషాలు కూడా పట్టదు!"

"ఇంకెప్పుడూ చైనా వాడి కొట్లో కొనకు. చైనా వాళ్లు మన శత్రువులు!" శాసించాడు రామశాస్త్రి - 1962 లో జరిగిన యుద్ధాన్ని పురస్కరించుకుని.

"పోట్లాటలు పొలిటికల్ స్థాయిలో జరుగుతాయి కాని, మంచి కూరలు దొరుకుతూంటే చైనావా డేమిటి? ఇటలీవా డేమిటి? "వీటో" చేసింది సీతమ్మ.

"చెప్పరా, నీ ద్వాపర యుగం థియరీ!" అన్నాడు రవి నుద్దేశించి రామశాస్త్రి.

"మీ రిద్దరూ ఫామిలీ రూమ్ లో కూర్చుని చర్చించుకోండి. వంటకు సిద్ధం చేసుకోవాలి" అంది సీతమ్మ వంటిల్లు తన జూరిస్‌డిక్షన్ అన్నట్లుగా.

"సరేలే!" అంటూ తండ్రి, కొడుకులు ఫామిలీ రూమ్‌కు వెళ్లారు.

రవి ప్రారంభించాడు.

"భూమికి ఒక చంద్రు డున్నట్లే ప్రతి గ్రహానికీ ఒకటి కాని, ఒకటి కంటె ఎక్కువ కానీ చంద్రు లున్నారు. ఈ చంద్రులు తమ గ్రహాల చుట్టూ తిరుగుతాయి. ఆ గ్రహాలు వాటి చంద్రులతోపాటు తమ చుట్టూ తాము తిరుగుతూ సూర్యుని చుట్టూ తిరుగుతాయి. సూర్యుడు తన గ్రహ నక్షత్రాల సమేతంగా మరో నక్షత్రం చుట్టూ తిరుగుతాడు. సూర్యుడు తన పరివారంతో ఆ నక్షత్రం చుట్టూ తిరగడానికి మన కాలమానం ప్రకారం 24,000 సంవత్సరాలు పడుతుంది."

"వంకాయ కూర మెంతి పెట్టి వండమంటారా?" అరిచింది వంటింట్లోంచి సీతమ్మ.

"రామాయణంలో పిడకల వేట, చెప్పాను కదా నీ ఇష్టం వచ్చినట్లు వండమని" రామశాస్త్రి విసుగ్గా అన్నాడు.

"ఎప్పు డడిగాను? ఎప్పుడు చెప్పారు?" అనుకుంది సీతమ్మ.

రవి "సూర్యుడు ఆ నక్షత్రం చుట్టూనే తిరగడమే కాకుండా విశ్వాంతరాళంలో 'విష్ణునాభి' అనే ప్రదేశం చుట్టూ కూడా తిరుగుతాడు. ఈ విష్ణునాభి సృష్టికర్తైన బ్రహ్మకు ఉనికి. అదే. Great centre of the Universe. ఆ బ్రహ్మే విశ్వ రూపాన్ని అయస్కాంత శక్తితో పొందికపరిచేడు. ఆ అయస్కాంత శక్తి మూలాన్నే విశ్వంలో నక్షత్రాలు, గ్రహాలు, చంద్రులు ఒకరినొకరు 'ఢీ' కొట్టకుండా ఒక పొందికలో ఉండగలుగుతున్నాయి. మానవుల్లో ధర్మాచరణ శక్తి కలిగించేది కూడా ఆ బ్రహ్మమే."

వంకాయ కూర ఎలా వండాలా అని తర్జన భర్జన పడుతోంది సీతమ్మ. డైరెక్టుగా ఒక జవాబిస్తే ఇంత గొడవ ఉండకపోనుకదా! తీరా చేసి చూస్తే ఇంట్లో మెంతుల్లేవు మెంతి పెట్టి వండడానికి.

ఉల్లి కారం పెట్టి వండితే రవికి ఇష్టం. మరి ఆయనకు అన్నీ మూడ్స్ - నచ్చుతుందో - నచ్చదో!- సీతమ్మకు అనుమానం.

"సూర్యుడు తన ప్రదక్షణంలో "విష్ణునాభి" కి అతి దగ్గరగా రావడమో, లేదా అతి దూరంగా వెళ్లడమో 12,000 సంవత్సరాల కోమారు జరుగుతుంది. అంటే సూర్యుడు విష్ణునాభికి దగ్గరగా ఉండి, మళ్లీ అదే ప్రదేశానికి రావడానికి 24,000 సంవత్సరాలు పడుతుం దన్నమాట. ఈ ప్రదక్షణంలో 12,000 సంవత్సరాలు ఆరోహణానికి 12,000 సంవత్సరాలు అవరోహణానికి పడుతుంది. ఈ 12,000 సంవత్సరాలను దైవ యుగం అంటారు. దీన్నిబట్టి 12,000 సంవత్సరాలు [మొత్తం ప్రదక్షణ కాలం 24,000 సంవత్సరాలలో 1/20 వ భాగం] కలియుగం. ఈ కలియుగంలో మానవులు స్థూల రూపంలో కనపడే వస్తువులకే ప్రాముఖ్యా నిస్తారు తప్ప వేరే జ్ఞానం అవగాహన చేసుకోలేరు."

"వంకాయ గుత్తి కూర వండుతేనో కాని చిన్న చిన్న మెట్ట వంకాయలైతే బాగుంటాయి" - తనలో తనే సమర్థించుకుంది.

"కలియుగం 1200 సంవత్సరాలే." ఆశ్చర్యపడుతూ రామశాస్త్రి.

"అంతే!" అంటూ తన ఉపన్యాసం సాగిస్తున్నాడు రవి.

"ద్వాపర యుగం - 2,400 సంవత్సరాలు [24,000 లో 2 / 20 వంతు] - ఈ యుగంలో మానవుడి బుద్ధి మరో అంచె ఎక్కువవుతుంది. స్థూల వస్తువులే కాకుండా, సూక్ష్మ వస్తువులు - అంటే విద్యుచ్ఛక్తి వంటివి గుర్తించి వాటి గుణాలు అవగాహన చేసుకోగలుగుతాడు.

"త్రేతాయుగం 3,600 సంవత్సరాలు [24,000 లో 3 / 20 వ వంతు]. ఈ యుగంలో విద్యుచ్ఛక్తితో బాటు అయస్కాంత శక్తిని కూడా అర్థం చేసుకుని - ఈ సృష్టి అంతా ఈ రెండు శక్తి సిద్ధాంతాలపైనే ఆధారపడి ఉందని గుర్తిస్తాడు మానవుడు.

"కృతయుగం లేక 'సత్య యుగం' 4,800 ఏళ్లు [24,000 లో 4 / 20 వ వంతు] - ఈ యుగంలో మానవుడు తన మెదడును నూటికి నూరుపాళ్లు ఉపయోగించగలుగుతాడు. అప్పుడు మన కంటికి కనపడకుండా పని చేసే అదృశ్య శక్తుల గురించి, దేవుని గురించి సులభంగా అవగాహన చేసుకుంటాడు."

"ఈ లెక్క ప్రకారం 12,000 సంవత్సరాలే అయ్యాయి కదా!" సందేహం వ్యక్తపరిచాడు రామశాస్త్రి.

"అవును. ఆరోహణంలో ఈ యుగాలు వచ్చినట్టే అవరోహణంలో కూడా యుగాలు మళ్లీ వస్తాయి" అన్నాడు రవి.

"అంటే కలియుగం, ద్వాపరయుగం, త్రేతాయుగం, కృతయుగం- మళ్లీ కృతయుగం. త్రేతాయుగం, ద్వాపరయుగం, కలియుగం" వస్తాయన్నమాట?" - రామశాస్త్రి గారికి ఉత్సాహం ఎక్కువవుతోంది. "చాలా ఆసక్తిదాయకంగా ఉందిరా ఈ కథ" అన్నాడు.

"వంకాయ, మామిడికాయ కలిపి వండుతే రుచిగా ఉంటుందని మాలతీచందూర్ రాసింది. కాని మామిడికాయ కాస్త మెత్తగా పడిలిపోయి ఉంది." సీతమ్మ సందిగ్ధం.

రవికి తను చదివిందంతా చెప్పి నాన్నగార్ని మెప్పిద్దామని ఉబలాటం.

"మనకు తెల్లవారుజాము, సంధ్యా సమయం ఉన్నట్లే యుగాలకు కూడా సంధులు ఉన్నాయి.

కలి యుగానికి : 100 సంవత్సరాలు సంధి + 1000 సంవత్సరాలు అసలు యుగం + 100 సంవత్సరాలు సంధి.

ద్వాపర యుగానికి : 200 సంవత్సరాలు సంధి + 2000 సంవత్సరాలు అసలు యుగం + 200 సంవత్సరాలు సంధి.

త్రేతా యుగానికి : 300 సంవత్సరాలు సంధి + 3000 సంవత్సరాలు అసలు యుగం + 300 సంవత్సరాలు సంధి.

కృతయుగానికి : 400 సంవత్సరాలు సంధి + 4000 సంవత్సరాలు అసలు యుగం + 400 సంవత్సరాలు సంధి.

"యుగ సంధుల్లో జరుగుతున్న యుగ లక్షణాలతో బాటు జరిగిపోయిన యుగ లక్షణాలు, లేక రాబోయే యుగ లక్షణాలు కూడా ఉంటాయి.

ఈ లెక్కల్ని బట్టి క్రీ. శ. 500 ఏళ్లు కలియుగంలో అథమ స్థాయి. మానవుడి మేధా శక్తి కూడా అధమ స్థాయిలోనే ఉంది. తినడం, తిరగడం, యుద్ధాలు చేయడం తప్ప వేరే ధ్యాస లేదు. క్రీ. శ. 1599 నుంచి కలియుగ - ద్వాపర యుగ సంధి ప్రారంభమైంది.

"అప్పటి నుంచే శాస్త్రజ్ఞులు ఎన్నో కొత్త పరికరాలు, కొత్త సిద్ధాంతాలు కనిపెట్టారు. ఉదాహరణకు - విలియమ్ గిల్బర్టు - క్రీ. శ. 1600- అయస్కాంత శక్తి; కెప్లర్ - క్రీ. శ. 1609 - ఖగోళ శాస్త్ర సూత్రాలు; అదే సంవత్సరం - గలిలియో - దూరదర్శిని. ఇవి కొన్ని మచ్చు తునకలు మాత్రమే."

"వంకాయ, చిక్కుడు కాయ, ముద్ద కూర చేసి, చిట్టొడియాలు వేయించి పడెయ్యనా?" వంటింట్లోంచి సీతమ్మ గొంతు.

"ఏదో వండి పడేద్దూ మమ్మల్ని విసిగించక!" రామశాస్త్రి సమాధానం వినుగ్గా.

"ఏం సంగతి చెప్తానుండండి ఇవాళ!" - స్వగతంలో ప్రకాశంగా సీతమ్మ.

"క్రీ. శ. 1899 కి ద్వాపర - కలి సంధి పూర్తయింది. అసలైన ద్వాపర యుగం 2000 సంవత్సరాలు. మానవులు విద్యుచ్ఛక్తి సూత్రాలను అవగాహన చేసుకుని వాటిని ప్రయోగంలో పెట్టిన ఫలితంగానే మన కీనాడు టెలిఫోన్‌లు, టీ. వీ. లు, కంప్యూటర్లు, ట్రాన్సిస్టర్‌లు వాడడం అలవా టయిపోయింది. కాని - భగవంతుని ధ్యాస తక్కువ. మన తప్పు కాదు. యుగ ధర్మం."

"అయితే ఇప్పుడు 1992 కి ద్వాపర యుగ సమానం ఏమిటి?" రామశాస్త్రి ప్రశ్న.

"292 ద్వార -" అన్నాడు రవి. "అలాగే 1993 కి 293..."

"మరి కలియుగే, ప్రథమ పాదే అంటారు కదా?" ఇంకా పూర్తిగా సందేహం తీరలేదు రామశాస్త్రికి.


"కుల్లుక భట్టుడనే సిద్ధాంతి గారు యుగాల గణితంలో పొరపాటు చేసి కలియుగం 4,32,000 సంవత్సరాలు అని చెప్పాడు. మనవాళ్లంతా పాడిందే పాడరా, పాచిపళ్ల దాసరా అన్నట్లుగా వల్లించేస్తున్నారు."


"మరి నువ్వు చెప్పిందంతా ఎవరు వ్రాశారు?"

"పరమ హంస యోగానందగురువైన స్వామి శ్రీ యుక్తేశ్వర్ అన్న మేధావి. ఆయన్నే జ్ఞానావతార్ అంటారు" గర్వంగా చెప్పాడు రవి.

● ఇదేమి తెలివి?

ఒక సాధారణ రైతు పంటల ఉత్పత్తిలో ఖర్చు చేసే ప్రతి కేలరీ శక్తికి 10 కేలరీలను ఉత్పత్తి చేస్తాడు. అమెరికాలోని ఆధునిక రైతు ప్రతి కేలరీకి 6000 కేలరీల ఉత్పత్తి సాధిస్తాడు. చూడడానికి బాగానే ఉంది! కానీ ఆ ఉత్పత్తి క్రమంలో వినియోగించే ఇతర ఇంధన శక్తు లన్నిటినీ లెక్క వేస్తే 270 కేలరీల మొక్కజొన్నను ఉత్పత్తి చేగుడానికి అమెరికన్ ఆధునికుడు 2970 కేలరీలను ఖర్చు చేస్తాడు! ఇ దంతా వ్యవసాయ [illegible]ాలు, రసాయనిక ఎరువులు, క్రిమిసంహారాలకే పోతుంది!





## ● 'విద్యా' విధ్వంసనం

అమెరికన్ విద్యా వ్యవస్థ గురించి జెరిమిరిఫ్‌కిన్ ఇలా అంటున్నారు: "మన [అమెరికన్] విద్యా వ్యవస్థ వాస్తవ సమాచార సంగ్రహానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తోంది. వివిధ రకాల సమాచారానికి సంబంధించిన 'బిట్లు' ఎన్ని ఎక్కువ తెలుసుకొని జ్ఞాపకం ఉంచుకో గలిగితే అంత ఎక్కువ మార్కులు తెచ్చుకుంటాడు విద్యార్థి... మన విద్యా వ్యవస్థ పారిశ్రామిక సమా జావసరాలు తీర్చడానికే ఉద్దేశించినది. క్లుప్తీకరణ, విభాజక [రిడక్షనిస్ట్] ధోరణుల వల్ల మనకు ఎంతో ఎక్కువ 'జ్ఞానం' లభించిం దనుకుంటున్నాము కానీ మనకు ఏమి జరుగుతోందో తెలియకుండా పోతోంది.

... విద్యార్థుల బుర్రల్లోకి ఊరికే సమాచారాన్ని తోసేస్తూ ఉంటాము. ఉ న్నట్టుండి "అరె! ఈ విద్యార్థి చదవలేక పోతున్నాడు" అని ఎవరో గుర్తిస్తారు... అసలు విద్యార్థులు ఏమైనా నేర్చుకో గలుగుతున్నారా అన్నది అనుమానమే. విద్యార్థులకు తమ చదువుపై దృష్టి పెట్టే సమయం ఉండటం లేదు. వారిలో ఆందోళన పెరుగుతోంది. అది విధ్వంసకాండకు దారి తీస్తోంది. ఇలాటి విలువలు లేని విద్యా వ్యవస్థ అయోమయంలో ఎదిగిన విద్యార్థులు విద్యా సంస్థల్లో సాగిస్తున్న విధ్వంసక చర్యలను అరికట్టడానికి ఏటా 60 కోట్ల డాలర్లు ఖ ర్చవుతోంది.

"మన వాళ్ల కివేమీ తెలియదంటావా?"

"తెలిసున్నా పాటించరు. ఏ తెల్లవాడో వచ్చి చెప్పాలి. వచ్చే వారం నుంచి గడియారం ఒక గంట ముందుకో, వెనక్కో తిప్పమంటే నోరెత్తకుండా పాటిస్తారు. తెల్లవాడు 'యోగా' మంచిదనో, 'వెజిటేరియన్ ఫుడ్' మంచిదని చెప్తే అప్పుడే మనకు కొంచెం బుర్రకెక్కుతుంది. పతంజలి మహర్షి ఏనాడో రాశాడు యోగ సూత్రాలు. ఎంత మంది పాటిస్తున్నారు?" ఆవేశంగా చెప్పుకుపోతున్నాడు రవి.

ఇంగువ, మిరపకాయల పోపు ఘాటుతో అందరికీ దగ్గులొచ్చాయి.

"ఏమిటే, మమ్మల్ని చంపేస్తున్నావు?" రామశాస్త్రి అరుపు.

"ఫస్సు డిస్టర్బ్ చెయ్యకండి ... సంగతి మీరు చూసుకోండి." ముభావంగా సీతమ్మ సమాధానం.

"మరి ఇంకా ఉందా! అయిపోయిందా!" అన్నాడు రామశాస్త్రి రవి నుద్దేశించి.

"చాలా ఉంది, నాన్నా నీకు ఆసక్తి ఉంటే స్వామి శ్రీ యుక్తేశ్వర్ రాసిన The Home Science పుస్తకం పట్టుకొస్తాను. ఆ పుస్తకానికి "కైవల్య దర్శనం" అని కూడా పేరు. ఎన్నో సూత్రాలకి 'కామెంటరీ' కూడా రాశారు.

"తప్పకుండా తీసుకు రారా." రవి జ్ఞానికి మురిసిపోతూ చెప్పాడు రామశాస్త్రి.

"వంటయింది. భోజనాలకు రావచ్చు" సీతమ్మ పిలుపు.

"మేము రెడీ!" అంటూ తండ్రీ, కొడుకు లొచ్చారు.

వడ్డించే ముందు - "ఏమండీ! నాదో సంశయం - తీరుస్తారా!" అడిగింది భర్త నుద్దేశించి సీతమ్మ.

"ఏమిటది?" అన్నాడు రామశాస్త్రి.

"తెల్లవారు జామున పెంకు లెగిరిపోయేటట్లు ఓం... ఓం... అని ఓంకార నాదం చేస్తారే - దాని అర్థం ఏమిటండీ?" ఫిలాసఫికల్ క్వొశ్చన్ వేసింది సీతమ్మ.

"సృష్టి కంతా ఓంకార నాదమే కారణం." ఒక్క ముక్కలో చెప్పాడు రామశాస్త్రి.

సీతమ్మ కేమీ అర్థం అవలేదు. "దానివల్ల లాభమేమిటి?" అంది అమాయకపు పోజులో.

"ముఖ్యంగా శాంతి లభిస్తుంది. ఇతరుల కష్టాలను అర్థం చేసుకోగల మనస్తత్వం ఏర్పడుతుంది ఇంకా చాలా ఉన్నాయిలే" అన్నాడు రామశాస్త్రి.

"అంటే కోపం, తాపం రావన్నమాట." సీతమ్మ డిప్లొమాటికల్‌గా.

"అలాగే అనుకో."

వడ్డన ప్రారంభమైంది. బ్రోకోలీ పప్పు, దొండకాయ వేపుడు, వంకాయ, పులుసు, బెల్లం పెట్టిన కూర, అప్పుడే వచ్చి మిరపకాయలు, కొత్తిమీర వేసి నూరిన ఉసిరికాయ పచ్చడి - ఇవేమీ రామశాస్త్రికి ఇష్టం ఉండవని తెలుసు సీతమ్మకు.

రామశాస్త్రిది భోజనం విషయంలో అంతా లెక్కే. వేదాంతం దారి వేదాంతానిదే. తిండిలో ఏ మాత్రం లోపం వచ్చినా త్రాచు పాములా లేచిపోతాడు. వంకాయంటే మహా ప్రాణం.

బ్రోకోలి కూరకు ప్రెసిడెంట్ బుష్, రామశాస్త్రి ఒకటే. దొండకాయ మేధాశక్తి తగ్గిస్తుందని చిన్నప్పటి నుంచి తినడం మానేశాడు. కాని రవికీ, తనకీ ప్రాణం ఈ రెండు కూరలంటే. ఉసిరి కాయ పచ్చడి అమ్మో ఆదివారం నాడే మహాపాపం! ఇకపోతే ఏ కాంబినేషనూ దొరకనట్లు వంకాయ పులుసూ, బెల్లం తను ఎప్పుడూ వండలేదు. ఇదో 'ఎక్స్‌పెరిమెంటు' సీతమ్మకు.

"వంకాయ కూర ఇలా తగలేశావేం?" అన్నాడు కోపంగా రామశాస్త్రి.

"ఎన్నోసార్లు అడిగాను వంకాయ కూర ఎలాగ చేయాలని." అమాయకత్వం నటించింది సీతమ్మ.

కోపం ఆపుకోలేక "పాతిక్ గాడి ఆవకాయ నా మొఖాన్న తగలేసి మజ్జిగ పొయ్యి" అన్నాడు ఆగ్రహంతో రామశాస్త్రి.

"అదేమిటండీ? ఏమీ తినకుండా మజ్జిగే?" [ఏం పర్వాలేదులే. ఒక పూట తినకపోతే - మధ్యాహ్నం టిఫ్ఫుతోపాటు పకోడీలు చేసి పడేస్తాను - అనుకుంది తనలో సీతమ్మ.]

"ఏం చేస్తారో! నీలాటి ఇల్లాలు దొరికినందుకు?" ధుమధుమలాడుతున్నాడు రామశాస్త్రి.

"ఏం మనుషులో! ఇన్నాళ్ళు ఓంకార నాదం చేస్తేనేం ఒక్క నాడు వంకాయ కూర బాగా లేకపోతే ఇంత రాద్ధాంతం ఎందుకో" అని మనసులో అనుకుని "ఇక ముందైనా కాస్త వినిపించుకుని సమాధాన మియ్యండి" కొత్త రకం వంకాయ కూర సహించలేని భర్తలో ఓంకార నాదం తెచ్చిన మార్పేమిటి అనుకుంది సీతమ్మ.

గబగబా చెయ్యి కడుక్కుని ఫామిలీ రూమ్‌కు వెళ్ళాడు రామశాస్త్రి. తల్లీ, కొడుకూ ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు. ●